# స్థానిక ఎన్నికల పోరుకు బిఎస్పి పార్టీ సిద్ధం






జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి


ప్రతి అక్షరం ప్రజల కోసం

మహబూబ్‌నగర్

నాగర్‌కర్నూల్ వనపర్తి జోగులాంబ నారాయణపేట

సోమవారం 6 అక్టోబర్ 2025 పేజీలు : 10


# మహిళలకే జెడ్పీ పీఠాలు




- పాలమూరు, వనపర్తి స్థానాలపై మాజీ మంత్రుల ఫోకస్
- 'పేట' రేసులో చిట్టెం సుచరిత.. గద్వాలలో చక్రం తిప్పనున్న చల్లా
- కందనులుపై మళ్లీ మర్రి మార్క్
- కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీకి వెనుకాడుతున్న అభ్యర్థులు
- సీఎం సొంత జిల్లాలో విచిత్ర పరిస్థితి

**మహబూబ్‌నగర్**

అసెంబ్లీ ఎన్నికల తర్వాత స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని అనుకున్న ద్వితీయశ్రేణి నేతల ఆశలపై జెడ్పీ చైర్మన్ రిజర్వేషన్లు నీళు చల్లాయి. ఇద్దరు మంత్రులు, 11 మంది అధికార పార్టీ ఎమ్మెల్యేల ఇలాకాల్లో రిజర్వేషన్లు గందరగోళానికి దారితీశాయి. మంత్రులు, ఎమ్మెల్యేలకు అనుచరులుగా చలామణి అవుతున్న కొంతమంది నేతలు రిజర్వేషన్లతో డీలాపడ్డారు. మరోవైపు ప్రభుత్వ వ్యతిరేకత తీవ్రమవుతుండడంతో అధికార కాంగ్రెస్ పార్టీలో పో టీ చేసేందుకు అభ్యర్థులు వెనుకంజ వేస్తున్నారు.

సీఎం సొంత జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ పరిస్థితి దయనీయంగా మారింది. మరోవైపు బీఆర్ఎస్ పార్టీ అన్ని జిల్లా హెడ్‌క్వార్టర్లపై గులాబీ జెండా ఎగురవేసేందుకు సన్నద్ధమవుతున్నది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ప్రధాన జెడ్పీ పీఠాల రిజర్వేషన్లు మొత్తం మహిళలకే కేటాయించగా, ఒక్క జోగుళాంబ గద్వాల మినహా మిగతా అన్ని కూడా మహిళలకు రిజర్వ్ చేశారు. నారాయణపేట జెడ్పీ చైర్‌పర్సన్ పదవి జనరల్ మహిళకు కేటాయించగా, వనపర్తి , మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్ బీసీ మహిళకు.. జోగుళాంబ గద్వాల షెడ్యూల్ కులాలు కేటగిరిలో మహిళ/పురుషుడికి కేటాయించారు. నారాయణపేట జెడ్పీపీఠం రేసులో మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి సతీమణి చిట్టెం సుచరిత పోటీకి దిగనుండడంతో అక్కడ రాజకీయ పరిణామాలు మారిపోతున్నాయి. మహబూబ్‌నగర్, వనపర్తి, నాగర్‌కర్నూల్, నారాయణపేట జిల్లాలో మెజార్టీ స్థానాలు కైవసం చేసుకునేందుకు ఇటు మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, నిరంజన్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, - మిగతా2లో

## దసరా సెలవులు ముగిసిన నేపథ్యంలో బాలానగర్ హైవేలో ట్రాఫిక్ నియంత్రణ పరిశీలన



దసరా పండుగ సెలవులు ముగియడంతో జిల్లా నుండి హైదరాబాద్ దిశగా ప్రయాణికుల రద్దీ భారీగా పెరిగిన నేపథ్యంలో మహబూబ్‌నగర్ జిల్లా పరిధిలోని బాలానగర్ టౌన్‌లో హైవే ఎన్ హెచ్ 44 పై జరుగుతున్న ఫ్లైఓవర్ పనుల కారణంగా ట్రాఫిక్ అంతరాయం కలగకుండా జిల్లా ఎస్పీ డి. జానకి ఆదివారం నాడు స్వయంగా ట్రాఫిక్ పరిస్థితిని పరిశీలించారు.



# దసరా సెలవులు ముగిసిన నేపథ్యంలో బాలానగర్ హైవేలో ట్రాఫిక్ నియంత్రణ పరిశీలన





జిల్లా ఎస్పీ డి. జానకి

**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) అక్టోబర్ 5.** దసరా పండుగ సెలవులు ముగియడంతో జిల్లా నుండి హైదరాబాద్ దిశగా ప్రయాణికుల రద్దీ భారీగా పెరిగిన నేపథ్యంలో మహబూబ్‌నగర్ జిల్లా పరిధిలోని బాలానగర్ టౌన్‌లో హైవే ఎన్ హెచ్ 44 పై జరుగుతున్న ఫ్లైఓవర్ పనుల కారణంగా ట్రాఫిక్ అంతరాయం కలగకుండా జిల్లా ఎస్పీ డి. జానకి ఆదివారం నాడు స్వయంగా ట్రాఫిక్ పరిస్థితిని పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ దసరా సెలవులు ముగియడంతో ట్రాఫిక్ రద్దుగా ఉన్నచోట దారి మళ్లించే ఏర్పాట్లు చేయాలని ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని అన్నారు. సంబంధిత అధికారులకు రద్దీ సమయాల్లో వాహనాల కదలిక సజావుగా జరిగేలా తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రయాణికులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉండే విధంగా ట్రాఫిక్ డైవర్షన్‌లు.పహారా ఏర్పాట్లు సమర్థంగా అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ ఎస్ఐ లెనిన్. పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వాల్మీకి బోయలను బీసీ ఏ నుండి ఎస్టీ జాబితాలో చేర్చాలి

**నర్వ అక్టోబర్5( ప్రజాజ్యోతి )** వాల్మీకి బోయలను బీసీఏ నుండి ఎస్టీ జాబితాలో చేర్చాలని కోరుతూ వాల్మీకి దేవాలయం వద్ద వాల్మీకి బోయల మండల స్థాయి సమావేశం జరిగింది ఈ సమావేశంలో పాల్గొన్న వాల్మీకి సంఘ నియోజకవర్గ నాయకులు కొండయ్య హనుమంతు నువ్వు మాట్లాడుతూ వాల్మీకి బోయ బోయలంతా సంఘటితంగా ఉండి మన సమస్యలను సాధించుకునే వరకు పోరాడాలని పిలుపునిచ్చారు, అంతకంటే ముందు మండల కేంద్రంలోని పురవీధుల గుండా భారీ ఎత్తున వాల్మీకి బోయలు ర్యాలీ నిర్వహించారు, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అక్కడ బాణాసంచా పేల్చి వాల్మీకి బోయలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే ఎస్టీ జాబితాలో చేర్చాలని నినాదాలు చేసుకుంటూ సమావేశ వేదిక వద్దకు చేరుకున్నారు, రెండు గంటల పాటు జరిగిన సమావేశంలో పలువురు వాల్మీకి సంఘ నాయకులు వారి సమస్యల పట్ల ప్రసంగించుకున్నారు, వాల్మీకి బోయలంతా సంఘటితంగా ఉండి మన సమస్యలను సాధించుకొని రాజ్యాధికారం వైపు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘ నాయకులు గడ్డం నరసింహులు, అయ్యన్న, ఆంజనేయులు, రాములు హనుమంతు లక్ష్మణ, కృష్ణయ్య, వెంకటన్న అయ్యన్న, గడ్డం ఆంజనేయులు, లక్ష్మణ రాముడు, నరసింహులు, కావాలి రాముడు ఆయప్ప, అశోక్, అంజప్ప తదితరులు పాల్గొన్నారు



# రెవెన్యూ అదనపు కలెక్టర్ మండలాల్లో విస్తృత పర్యటన

నవాబ్ పేట్, కోయిల్ కొండ హన్వాడ, మహబూబ్ నగర్ అర్బన్ మండల తహసీల్దార్ కార్యాలయాల తనిఖీ

భూ భారతి దరఖాస్తులు పెండింగ్ పై సమీక్ష



**మహబూబ్ నగర్ అక్టోబర్ 05 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** భూ భారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన భూ సంబంధిత పెండింగ్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఆదివారం ఆయన నవాబ్ పేట్, కోయిల్ కొండ హన్వాడ, మహబూబ్ నగర్ అర్బన్ మండలాల్లో విస్తృతంగా పర్యటించి ఆయా మండల తహసీల్దార్ కార్యాలయాలను తనిఖీ చేశారు. మండల తహసీల్దార్, రెవెన్యూ సిబ్బందితో భూ భారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన పెండింగ్ దరఖాస్తుల పై, ఎలక్షన్ క్లెయిమ్స్ క్లియర్ చేయాలని ఆదేశించారు.

## డోలా రోహణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యేఆల..



**దేవరకద్ర అక్టోబర్ 5 ప్రజా జ్యోతి** దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో ఆదివారం స్థానిక శ్రీనివాస ఫంక్షన్ హాల్లో బి ఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు వంశీ కుమారుడు డోలారోహణ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర రెడ్డి పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ రామ శ్రీకాంత్ యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు జెట్టి నరసింహారెడ్డి, పట్టణ అధ్యక్షులు బాలరాజు, సత్యం సాగర్, చల్మారెడ్డి, కొండారెడ్డి, గౌస్, మల్లేష్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను పట్టివేత

దామరగిద్ద ఎస్సై రాజు

**దామరగిద్ద అక్టోబర్ 5 (ప్రజాజ్యోతి):** ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను ఆదివారం దామరగిద్ద ఎస్ఐ రాజు పట్టుకున్నారు. పోలీస్ తెలిపిన వివరాల ప్రకారం దామరగిద్ద మండల పరిధిలోని ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. నమ్మదగిన సమాచారం మేరకు బాపన్ పల్లి సమీపంలో ఇసుక తరలిస్తున్న టిఎస్ 06 యుడి 6311 టిఎస్ 31 హెచ్ 5966 రెండు ట్రాక్టర్లను పోలీసులు పట్టుకుని పేరపళ్ళకు చెందిన డ్రైవర్లు గొల్ల అనంతయ్య బైకన్ వెంకటప్ప ను విచారించగా బాపన్ పల్లి గ్రామానికి ఇసుక తరలిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ అనుమతులు లేకపోవడంతో ట్రాక్టర్లు స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసి ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్కు తరలించారు.

## మహిళలకే జెడ్పీ పీఠాలు

-మొదటిపేజీ తరువాయి

మాజీ ఎమ్మెల్యేలు మర్రి జనార్దన్‌రెడ్డి, ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, హర్షవర్ధన్‌రెడ్డి, జైపాల్ యా దవ్, పట్నం నరేందర్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ చల్లా వెంకట్రాంరెడ్డి, ఎమ్మెల్యే విజయుడు, గద్వాల బీఆర్ఎస్ ఇన్‌చార్జి బాసు హనుమంతు నా యుడు పార్టీని గెలిపించే బాధ్యతను భుజస్కంధాలపై వేసుకున్నారు. స్థానిక సంస్థలు జరుగుతాయో లేదో అన్న ప్రచారం కూడా గ్రామాల్లో కొనసాగుతున్నది. ఒకవేళ ఎన్నికలు జరిగితే అభ్యర్థులు ఎవరెవరు అనే విషయంపై జోరుగా చర్చలు సాగుతున్నాయి. మొత్తంపై ఉమ్మడి జిల్లాలో జెడ్పీ పీఠంపై పెద్దఎత్తున ఆశలు పెట్టుకున్న చాలామంది నేతలు రిజర్వేషన్లతో కంగుతిన్నట్లు కనిపిస్తోంది. మొత్తం ఐదు జెడ్పీ లో నాలుగు ప్రధాన జిల్లాల జెడ్పీ స్థానాలు మహిళలకే రిజర్వ్ అయ్యాయి. ఈసారి ఎన్నికలు జరిగితే స్థానిక సంస్థల్లో పోటాపోటీగా జరిగే అవకాశం లేకపోలేదు.

**రిజర్వేషన్లతో రాజకీయ భవిష్యత్ తారుమారు..**

ఉమ్మడి జిల్లాలో అసెంబ్లీ ఎన్నికల్లో కొంతమంది నేతలను తమ భుజస్కంధాలపై వేసుకొని గెలిపించిన నేతలు స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని ఆశపడ్డారు. తీరా రిజర్వేషన్లు వారి ఆశలపై నీళ్లు చల్లాయి. ముఖ్యంగా మహబూబ్‌నగర్, జోగులాంబ గద్వాల, నాగర్‌కర్నూల్, వనపర్తి జె డ్పీ చైర్మన్ స్థానాలను ఎమ్మెల్యేలు తమ అనుచరులకు కట్టబెట్టాలని ముందస్తుగా నిర్ణయాలు తీసుకున్నట్లు తెలిసింది.

# స్థానిక ఎన్నికల పోరుకు బిఎస్పి పార్టీ సిద్ధం.

కాంగ్రెస్, బిజెపి, బీఆర్ఎస్, పార్టీల ఉచ్చులో పడకండి.

దొరల పార్టీలలో బహుజనులు గెలిచినా దొరలదే ఆధిపత్య శీ.

బహుజనుల ఆత్మ గౌరవం బీఎస్పీ మాత్రమే.

స్థానిక ఎన్నికల్లో బీఎస్పీ బలపరిచిన అభ్యర్థులను ఆదరించండి.

బీఎస్పీకొల్లాపూర్ అసెంబ్లీ అధ్యక్షుడు బొల్లి కురుమయ్య.



**కొల్లాపూర్ అక్టోబర్ 5 ప్రజా జ్యోతి.** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఎస్పీ బలపరిచిన అభ్యర్థులను ఆదరించి గెలిపించాలని బీఎస్పీ కొల్లాపూర్ అసెంబ్లీ అధ్యక్షులు బొల్లి కురుమయ్య విజ్ఞప్తి చేశారు.ఆదివారం కొల్లాపూర్ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో బీఎస్పీ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం. స్థానిక ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, అభ్యర్థుల ఎంపికపై చర్చించారు.అనంతరం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. బీఆర్ఎస్,బీజేపీ,కాంగ్రెస్ పార్టీలు బహుజనుల వ్యతిరేక పార్టీలని,ఆ పార్టీల ఉచ్చులో పడవద్దని ప్రజలకు పిలుపు నిచ్చారు.దొరల పార్టీలలో బహుజనులు గెలిచినా ఆదిపత్యం మాత్రం దొరలే ఉంటుందన్నారు.మూడు పార్టీలు బహుజన ప్రజలను మోసం చేస్తూ,కేవలం ఓట్ల కోసం తప్పుడు హామీలు ఇచ్చి బీసీ,ఎస్సీ,ఎస్టీ ప్రజలను అధికారానికి దూరం చేస్తున్నాయన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల వల్ల ఒరిగేది ఏమీ లేదని ఈ రిజర్వేషన్లు స్థానిక సంస్థల ఎన్నికలకు మాత్రమే వర్తిస్తాయని చట్టసభలో అసెంబ్లీ, పార్లమెంటు, ఎన్నికలకు ఏమాత్రం వర్తించవని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసపూరిత విధానాలను బీసీలు గుర్తించాలని చట్టాలు చేయడానికి వీలుకాని42 శాతం రిజర్వేషన్లతో బీసీలు సంబరం పడిపోతున్నారని కాంగ్రెస్ పార్టీ చేస్తున్న మోసం బీసీలకు అర్థం కావడం లేదని అన్నారు. బహుజనులకు ఆత్మ గౌరవం, అధికారం కేవలం బీఎస్పీ తోనే సాధ్యమని,స్థానిక సంస్థల జడ్పిటిసి, ఎంపిటిసి, ఎన్నికల్లో బీఎస్పీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా కోశాధికారి దాసు, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి అంజి, అసెంబ్లీ కార్యదర్శి జై భీమ్ శంకర్, కొల్లాపూర్ మండల అధ్యక్షుడు బాలకృష్ణ, పెద్ద కొత్తపల్లి మండల అధ్యక్షుడు రామకృష్ణ, ఉపాధ్యక్షురాలు పారిజాత, మధు, సిద్ధార్థ పూలే తదితరులు పాల్గొన్నారు.

# కొప్పునూర్ ఎస్సీ బాలుర హాస్టల్లో "మహాత్మా గాంధీ" జయంతి వేడుకలు.



-గాంధీ జయంతి"రోజు ఆయన ఫోటోకి దండ వేసి శ్రద్ధాంజలి ఘటిస్తున్న కొప్పునూర్ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి

**చిన్నంబావి, మండల అక్టోబర్ 5 (ప్రజా జ్యోతి)** చిన్నంబావి : మండల పరిధిలోని కొప్పునూర్ ఎస్సీ బాలుర హాస్టల్లో గురువారం ఉదయం మహాత్మా గాంధీ జన్మదినం సందర్బంగా హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ - గాంధీ 1869 అక్టోబర్ 2 వ తేదీన గుజరాత్ రాష్ట్రం లోని పోరుబందర్ అనే గ్రామంలో జన్మించారు.మన దేశానికి ఆంగ్లేయుల పాలన నుంచి శాంతియుత మార్గంలో పోరాడి స్వాతంత్రం సాధించిన ప్రముఖులలో ఒకరు.మన దేశానికి వ్యాపారం కోసమని. చెప్పి ఇక్కడికి వచ్చి ఇక్కడే తిష్ట వేసి మన దేశాన్ని ఆర్థికంగా కొల్లగొట్టారు.మన దేశాన్ని వలస రాజ్యాంగా చేసుకుని మన మీదనే పెత్తనం చెలాయించారు.సాంస్కృతికంగా మన వికాసానికి అడ్డు తగిలారు.బహు విధాలుగా భారతీయులను వేదిస్తూ, దోచుకుంటూ మన దేశీయులను అనేక రకాలుగా అవమానించారు. మన దేశంలోనే మనల్ని రెండవ స్థాయి పౌరులుగా చేశారు. అంతులేని ఆగడాలకు పాల్పడ్డారు. దీంతో భారతీయుల సహనం నసించి బ్రిటిష్ వాళ్ళ దోపిడి అరికట్టడానికి ఎందరో పోరాట యోధులు వారితో దీర్ఘకాలం పోరాడి చివరికి సాధించగలిగారు. సత్యం, అహింస ఆయుధాలుగా సహాయ నిరాకరణ, సత్యాగ్రహం లక్షంగా ముందుకు సాగారు. గాంధీ భావనగర్లో ఉన్నత విద్య అభ్యసించి బారిస్టర్ చదవడానికి ఇంగ్లాండ్ వెళ్లి తిరిగి వచ్చిన తర్వాత బొంబాయిలో న్యాయవాద వృత్తి చేపట్టారు. చివరకు ఒకరోజు ప్రార్థన మందిరంలో కూర్చుని ప్రార్ధన చేస్తున్న సమయ లో 1948 అక్టోబర్ 30 వ తేదిన నాతూరామ్ గాడ్సే అనే వ్యక్తి తుపాకితో కాల్చి చంపాడు. జీవితంలో చివరివరకు అహింస, స్వీయ క్రమశిక్షణ పాటిస్తూ, సత్య శోధనలో ఎదిగి ప్రపంచశాంతి కోరుకున్నారు. అదేవిధంగా గాంధీ గారి పేరు చాలా మందికి తెలుసు. కానీ, స్వాతంత్రం కోసం పోరాడిన మరో యోధుడు,మన దేశానికి రెండవ ప్రధాని లాల్ బహద్దూర్ పేరు చాలా తక్కువ మందికే తెలుసు. జై జవాన్ జై కిసాన్ అనే నినాదంతో సైనికులు, రైతులను ఉత్తెజ పరచి 1965లో జరిగిన పాకిస్తాన్ తో జరిగిన యుద్ధంలో అద్భుతమైన నాయకత్వ పటిమతో దేశాన్ని గెలుపు వైపు నడిపించిన ప్రముఖులలో ఒకరు. ఆయన నిరాడంబరుడు, నిజాయితీకి నిదర్శనం.ఆయన 1966లో తాస్కెంట్ లో మరణించిన తరువాత భారతదేశ ప్రభుత్వం అతనికి భారత రత్న అవార్డు ఇచ్చింది.ఈరోజు మహాత్మగాంధీ,లాల్ బహద్దూర్ శాస్త్రి గార్ల జయంతి సందర్బంగా వారికి నివాళి అర్పిద్దాం అన్నారు. ఈరోజు వారిద్దరి జయంతి తో పాటు దసరా కూడా ఈరోజే కలిసి రావడం సంతోసించవలసిన విషయం.ఈ విజయదశమి అందరి జీవితాలలో, అన్ని రంగాలలో విజయం సిద్దించాలని ఆకాంక్షి చారు. ఈ కార్యక్రమలో గ్రామస్థులు వర్కర్ నరేష్ పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో సిపిఎం పోటీకి సిద్ధం.

స్థానిక ఎన్నికల సన్నాహక సమావేశం.

30 ఎంపీటీసీ స్థానాలు ఏడు జడ్పిటిసి స్థానాల్లో సిపిఎం పోటీ.

వర్ధ పర్వతాలు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి.



**కొల్లాపూర్ అక్టోబర్ 5 ప్రజా జ్యోతి.** కొల్లాపూర్ మండలం ముక్కిడిగుండం గ్రామంలో కార్యకర్తల సమావేశం సందర్భంగా సిపిఎం పార్టీ నగర్ కర్నూల్ జిల్లా కార్యదర్శి వర్ధ పర్వతాలు మాట్లాడుతూ.త్వరలో జరగనున్న ఎంపీటీసీ జడ్పిటిసి, గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు కార్యకర్తలు సిద్ధం కావాలన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న ఎర్ర జెండాకు ప్రజలు మద్దతుగా నిలవాలని పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు కృషి చేయాలని కోరారు. ప్రశ్నించే ఎర్రజెండా నాయకులను గెలిపించుకుంటే గ్రామాలు అభివృద్ధి చెందుతాయి అన్నారు . నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాజులేని పోరాటం నిర్వహిస్తున్న సిపిఎం ఎర్ర జెండాకు ఎన్నికల్లో మద్దతు తెలిపి అత్యధిక స్థానాలను గెలిపించాలని పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలను గాలికి వదిలేసి రాజకీయ లబ్ధి పొందినందుకు ప్రయత్నాలు చేస్తున్నాయని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే పూర్తిస్థాయిలో అమలు చేసేందుకు కార్యాచరణ రూపొందించాలని డిమాండ్ చేశారు. అధిక వర్షాలు భారీ వర్షాల వలన నష్టపోయిన రైతాంగాన్ని పరనస పరిహారం ఇచ్చి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో. మండల కార్యదర్శి బి శివవర్మ జిల్లా కమిటీ సభ్యులు తారా సింగ్ శాఖా కార్యదర్శులు అశోక్ బాలు నాయక్ నాయకులు బాల పీర్ కృష్ణయ్య కాసిం శివకుమార్ భాష సాయి కృష్ణ అంజి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థికి తోటి విద్యార్థులు ఆర్థిక సహాయం.

వైద్యం కొరకు ఎదురుచూసిన శంకర్

మా వంతు సహాయం అంటూ పూర్వ విద్యార్థులు.



**కొల్లాపూర్ అక్టోబర్ 5 ప్రజా జ్యోతి.** పూర్వ విద్యార్థి ఆరోగ్య పరిస్థితులు బాలేక వైద్యం చేయించుకోలేక ఎదురుచూస్తున్న సమయంలో తోటి విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళన సభ ఏర్పాటు చేసి అందులో భాగంగా మా వంతు సహాయంగా అని 30 వేల రూపాయలు అందజేసిన పూర్వ విద్యార్థులు. జటపోల్ గ్రామానికి చెందిన శంకర్ 1995- 96 సంవత్సరం పెంట్లవెల్లి మండల జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థి. ఆర్థిక స్తోమత లేక కుటుంబ సమస్యలు భారమై ఆరోగ్య పరిస్థితి.బాలేక అనారోగ్యంతో కొట్టుమిట్టాడు బాధపడుతున్న శంకర్ విషయం తెలుసుకున్న పూర్వ విద్యార్థులు. తోటి స్నేహితుని ఆరోగ్య పరిస్థితులు బాలేవు అని తమ వంతుగా ఆర్థిక సహాయాన్ని తన నివాసానికి వెళ్లి ఆర్థిక సహాయం కుటుంబానికి అందించారు.

# పలు కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్..




**దేవరకద్ర అక్టోబర్ 5 ప్రజా జ్యోతి** మండల కేంద్రంలో ఆదివారము కార్యక్రమాల్లో స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. మొదట గ్రామానికి చెందిన వంశీ నూతన గృహప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. అలాగే స్థానిక శ్రీనివాస ఫంక్షన్ హాల్ లో జరిగిన మ్యాదరి మల్లేష్ మనవడు డోలారోహణ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. అలాగే కురువ వాడలో గొని శీను తల్లి మృతి చెందినందుకు వారి కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించారు. ఎమ్మెల్యే వెంటా టిపిసిసి ఆర్గనైజర్ సెక్రెటరీ అరవింద్ కుమార్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు అంజల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి లక్ష్మీకాంత్ రెడ్డి, దేవస్థానం చైర్మన్ నరసింహారెడ్డి, పట్టణ అధ్యక్షులు సయ్యద్ ఫారుక్ అలీ, కొండ గోవర్ధన్ రెడ్డి రఘువర్మ కిషన్ రావు రాంపండు మాజీ ఎంపిటిసి వెంకటేష్, శంకర్, నర్వ శ్రీనివాస్ రెడ్డి, రామస్వామి, రామంజి, అర్జున్ చారీ, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కండి..

నియోజక వర్గం బిజెపి ఇంచార్జ్ కొండ ప్రశాంత్ రెడ్డి

**దేవరకద్ర అక్టోబర్ 5 ప్రజా జ్యోతి** స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలని అలాగే గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ఇంచార్జి నాయకులు కృషి చేయాలని నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి కొండ ప్రశాంత్ రెడ్డి, కోరారు. ఆదివారం దేవరకద్ర నియోజకవర్గం ముఖ్య నాయకుల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మహబూబ్నగర్ పార్లమెంట్ కన్వీనర్ డోకుర్ పవన్ కుమార్ రెడ్డి, నివాసంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో అన్ని స్థానాలలో భారతీయ జనతా పార్టీ పోటీ చేసిన స్థానంలో 50 శాతానికి పైగా ఓట్లు వచ్చే విధంగా చూసుకోవాలని కార్యకర్తలకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఇంచార్జ్ లను నియమించి పార్టీని బలోపేతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు యజ్ఞ భూపాల్ రెడ్డి , జిల్లా ఉపాధ్యక్షులు గాల్ రెడ్డి, భరత్ భూషణ్ గారు, జిల్లా కార్యదర్శి నారాయణ రెడ్డి, కుర్వ రమేష్ , దేవరకద్ర మండల అధ్యక్షులు కృష్ణం రాజు, వివిధ మండలాల అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# పాలెం వెంకన్న ఆలయంలో దుర్గామాత ప్రత్యేక పూజలుజి

**నాగర్ కర్నూల్ : అక్టోబర్ 05 ప్రజా జ్యోతి** బిజినెపల్లి మండల పరిధిలోని పాలెం శ్రీ అలర్మేల్ మంగా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం లో శరన్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి దుర్గా అమ్మవారి శోభాయాత్ర అత్యంత వైభవంగా జరిగింది.పాలెం గ్రామంలో టీచర్స్ కాలనీ, రామాలయం, కాలేజీ రోడ్, గాంధీ చౌక్. రచ్చ కట్ట నుండి సాగుతూ పెంటోని చెరువులో ఆదివారం తెల్లవారుజామున నిమజ్జనం చేశారు. ఆదివారం ఉదయం శ్రీపద్మావతి మాతృమండలి ఫ్రెండ్స్‌యూత్ క్లబ్ సభ్యులు అభిషేకంలో పాల్గొన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు కురవి రామానుజ చార్యులు, జయంతు, వంశీకృష్ణ చార్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు వేద ఆశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమం లో పద్మావతి మండలి సభ్యులు, రాజేశ్వరి, రజిత, మంజుల, పద్మ, వానిభాయ్, లక్ష్మీ దేవమ్మ, కవిత, ఫ్రెండ్స్ యూత్ క్లబ్ సభ్యులు ప్రమోద్ కుమార్, అల్లుజి ,ఆనంద్ , వినయ్, ఆనంద్ సింగ్, కార్తీక్ కుమార్, సన్నీ, నర్సింహా, శశిధర్, శ్రీనివాస్, నీలాధర్, విఠల్ సింగ్, శేఖర్ శ్రీను, మురళి, ఆర్చిత్ సాయి, అక్షయ్ సాయి, కృష్ణతేజ పాల్గొన్నారు.



## నూతన అంబేద్కర్ యువజన సంఘం ఎన్నిక



**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) అక్టోబర్ 5.** మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండల పరిధిలో వెన్నచేడ్ గ్రామంలో ఆదివారం నాడు నూతన అంబేద్కర్ యువజన సంఘం కమిటీని ఎన్నుకున్నారు అంబేద్కర్ సంఘం అధ్యక్షులుగా మైసగాళ్ల గోపాల్ (టీచర్) ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ప్రధాన కార్యదర్శి గా దొడ్డే ప్రభాకర్ ను ఎన్నుకున్నారు అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలో ఏ సమస్య వచ్చినా ముందుండి పనిచేస్తామని అన్నారు. అంబేద్కర్ సంఘం తరపున నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్కరికి ప్రత్యేకంగా ధన్యవాదాలు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నుకోబడిన అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులుగా గొంద్యాల శ్రీనివాస్ గండీడ్ సాయి కుమార్. సహాయ కార్యదర్శి గా మచ్చ కృష్ణ కోశాధికారిగా పెద్దాపురం కృష్ణ. సోషల్ మీడియా ఇంచార్జి లుగా వడ్ల శ్రీనివాస్. దొడ్డే కేశవులు.అంబేద్కర్ కాలనీ గ్రామ పెద్దలు.యువకులు తదితరులు పాల్గొన్నారు

## 7న వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం..

**దేవరకద్ర అక్టోబర్ 5 ప్రజా జ్యోతి** మండల కేంద్రంలో ఈనెల 7న వాల్మీకి జయంతి సందర్భంగా వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో శ్రీ ఆంజనేయుని స్వామి గుడి దగ్గర ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు వాల్మీకి సంఘం సభ్యులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.మండల ప్రజలు ప్రతి ఒక్కరు వచ్చి తమ వైద్య సమస్యలను డాక్టర్స్ దగ్గర పరీక్షించుకోవాలని వారు కోరారు. వైద్య పరీక్ష చేసి టాబ్లెట్స్ , టానిక్స్ ఉవచ్చితముగా ఇస్తారు మరియు ఆపరేషన్స్ చేయాల్సిన అవసరం ఉంటే 8 న బుధవారం రోజు బస్సులో హైదరాబాద్ తీసుకొనిపోయి ఉచితంగా ఆపరేషన్స్ చేసి మళ్ళీ బస్సులో తెచ్చి వదిలివేలుతారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## గర్భిణీ స్త్రీకి అత్యవసర వైద్యం కోసం చేయూత



**చిన్నంబావి, మండలం అక్టోబర్ 5 (ప్రజాజ్యోతి)** మానవత్వానికి నిదర్శనం చిన్నంబావి మండలం పరిధిలోని పెద్ద మారూర్ గ్రామానికి చెందిన కే. రాముడు, లక్ష్మి దంపతులు ఆర్థికంగా వెనుకబడిన పరిస్థితిలో ఉన్నారు. లక్ష్మి ప్రసవానికి సంబంధించి అత్యవసర వైద్య సదుపాయాలు అవసరమవడంతో కుటుంబం ఆసుపత్రిలో చేరడానికి అవసరమైన ఖర్చులు భరించలేని పరిస్థితి నెలకొంది. ఈ సమయంలో గ్రామానికి చెందిన, సామాజిక కార్యకర్త కేతపాగ విజయ్‌కుమార్ ముందుకు వచ్చి వారికి ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ స్థానికులు మాట్లాడుతూ, “ఇలాంటి సందర్భాల్లో ముందుకు రావడం ద్వారా విజయ్‌కుమార్ నిజమైన సామాజిక బాధ్యతను నిర్వహించారు. ఇది కేవలం డబ్బు ఇవ్వడం కాదు, మానవత్వాన్ని ప్రతిబింబించడం” అని అన్నారు. యువకులు పాల్గొని విజయ్‌కుమార్ కుటుంబం చూపిన మానవతా దృక్పథాన్ని, సేవాభావాన్ని ప్రశంసించారు.